క్లుప్తంగా

ఎంపీని కలిసిన కొప్పరపాడు నాయకులు


ఎంపీని కలిసిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నేతలు

బల్లికురవ: బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు రెండోసారి ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించటంతో ఆదివారం మండలంలోని కొప్పరపాడు గ్రామానికి చెందిన నేతలు ఉద్దండరాయునిపాలెంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అందిస్తున్న పథకాలే ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి సోపానాలని కొప్పరపాడు నేతలు బుర్రి ఆదినారాయణ, కుంచపే ఆదినారాయణ, బండారు ఉరవయ్య, పందిరి శ్రీనివాసరావు అన్నారు.

పేదల డాక్టర్ పోలవరపు చిరస్మరణీయుడు


కార్యక్రమంలో మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు

చీరాల అర్బన్: చీరాల ప్రాంతంలో పేదల డాక్టర్‌గా పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక రోటరీ క్లబ్‌లో రోటరీ క్లబ్, కళాంజలి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన డాక్టర్ పోలవరపు వెంకటేశ్వర ప్రసాద్ సంస్మరణ సభను నిర్వహించారు. వైద్యపరంగా వేలాది మంది పిల్లలకు జన్మను, తల్లులకు పునర్జన్మను ఇచ్చారన్నారు. అలానే సామాజిక, సాహిత్య రంగాలకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సిహెచ్ కృష్ణమూర్తి, ఆడిటర్ పి.శ్రీమన్నారాయణ, గౌతమ్, కరణం శ్రీనివాసబాబు, వడలి రాధాకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, వెంకటరావు, సురేష్, పోలవరపు జనార్దనరావు, డాక్టర్ బీరం సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం


బాధితుడికి రక్తం ప్యాకెట్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు

అద్దంకి: రక్తహీనతతో బాధపడుతున్న మండలంలోని వెంపరాల గ్రామానికి చెందిన ఇంటర్మీడియేట్ చదువున్న విద్యార్థిని పుణ్యం శరణ్య రక్తహీనతతో బాధపడుతుడటంతో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక మాధవ స్వామి దేవస్థాన అర్చకుడు కుమారుడి కొండమాచార్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రక్తదాన ప్రోత్సాహకులు చుండూరి మురళీ సుధాకరరావు, క్లబ్ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, ఆళహరి హరిబాబు, కొల్లా భువనేశ్వరీ పాల్గొన్నారు.


వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్


గ్రామ సచివాలయ భవనం


రైతు భరోసా కేంద్రం

దశ తిరిగిన దేశాయిపేట

- అభివృద్ధి పథాన దేశాయిపేట పంచాయతీ
- డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాలో రూ. 115.76 కోట్లు
- రూ. 12.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- రూ. 1.34 కోట్లతో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

వేటపాలెం: పంచాయతీలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి. గత ప్రభుత్వాల పాలనలో పంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయి. ఫలితంగా గ్రామాల నుంచి వలసలు మొదలై జనాలు ఇబ్బందులు పడ్డారు. 2019 నుంచి పరిస్థితులు మొత్తం మారిపోయాయి. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినపట్టి నంచి నేటి దాకా పంచాయతీల్లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. సచివాలయం, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఒక పెనువిప్లవమే తీసుకువచ్చింది ప్రభుత్వం. దేశాయిపేట పంచాయతీ విస్తీర్ణంలో చాలా పెద్దది. ఈగ్రామంలో 6,300 కుటుంబాలు, 2011 జనాభా లెక్కల ప్రకారం 20,640 మంది జనాభా ఉన్నారు. పంచాయతీ విస్తీర్ణం ప్రకారం దాదాపు నాలుగు కిలో మీటర్లు ఉంటుంది. గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వంలో పంచాయతీలో నాలుగు గ్రామ సచివాలయాలు, నాలుగు రైతు భరోసా కేంద్రాలు, నాలుగు హెల్త్ క్లినిక్‌లు నిర్మించారు. దీంతో గ్రామ ప్రజలకు పనులు సులభతరంగా జరగడంతో పాటు మండల కేంద్రానికి వెళ్లే యాతన తప్పింది.

అభివృద్ధి ఇదిగో..

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ వచ్చాక పంచాయతీ అభివృద్ధి బాట పట్టింది. దేశాయిపేట పంచాయతీ పంచాయతీ పరిధిలో రూ. 1.34 కోట్లతో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిరించారు. ఈ ల్యాబ్ నిర్మాణంతో రైతులకు ఒకే చోట వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధించిన పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి.

- దేశాయిపేట పంచాయతీ పరిధిలోని పేద ప్రజలకు 2019 నుంచి 2024 వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 116.24 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమచేశారు.
- గ్రామంలోని రామనగర్‌లో రూ.20.10 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్డు వేశారు.
- జీవరక్షానగర్, సాయినగర్, ఐటీఐ కాలనీలో రూ.31.40 లక్షలో సీసీ రోడ్డు.
- శాంతినగర్‌లో రూ.30.45 లక్షలతో సీసీ రోడ్డు వేశారు.
- రూ.120 లక్షలతో మూడు గ్రామ సచివాలయ భవనాలు నిర్మాణం. ఒకటి నిర్మాణంలో ఉంది.
- రూ.65.40 లక్షలతో మూడు రైతు భరోసా కేంద్రాల భవనాలు. ఒకటి నిర్మాణంలో ఉంది.
- రూ.65 లక్షల నిధులతో మూడు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు. ఒకటి నిర్మాణంలో ఉంది.
- రూ.412 లక్షలతో ప్రభుత్వ స్కూల్‌ను నాడు–నేడు పనులుతో సుందరంగా తీర్చిదిద్దారు.


గ్రామంలో నూతనంగా వేసిన అంతర్గత సీసీ రోడ్డు

ఎమ్మెల్యే కరణం బలరామ్‌కు కృతజ్ఞతలు..

గతంలో ఎన్నడూ లేనివిదంగా ఈ నాలుగున్నరేళ్లలో పంచాయతీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. కొందరు అభివృద్ధికి అడ్డు పడుతున్నా ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి సహకారంతో వాటన్నింటినీ అధిగమించి పంచాయతీని అభివృద్ధి చేసుకున్నాం. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో వ్యయప్రయాసలు లేకుండా ప్రజల సమస్యలన్నీ సచివాలయంలోనే పరిష్కారమవుతున్నాయి.

– మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్

రోడ్లు, నీటి కష్టాలు తప్పాయి..



ఏళ్ల తరబడి నెలకొన్న రోడ్లు, తాగునీటి సమస్య తీరింది. గతంలో తాగునీటి కోసం ఎంతోదూరం వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేది. గ్రామంలో అంతర్గత రోడ్లు కూడా లేక ఎన్నో అవస్థలు పడ్డాం. ఎంత మంది నాయకులకు అధికారులకు చెప్పుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఈప్రభుత్వం వచ్చాక అన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు, మంచినీటి కుళాయిలు వేశారు.

– పింజల రామారావు, దేశాయిపేట

నాలుగున్నరేళ్లల్లో ఎంతో అభివృద్ధి..



ఈ నాలుగున్నరేళ్లలో రెండేళ్ల కరోనా కష్టకాలంతో సరి పోయింది. ఇంక మిగిలిన రెండున్నరేళ్లలోనే రోడ్లు, తాగునీటి సమస్యలను తీర్చారు. సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటయ్యాయి. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషిచేశారు.

– యారాజు వెంకట సుబ్బారావు, దేశాయిపేట

జయహో దావీదు కుమారుడా !


కుంకలమర్రులో మట్టలు చేతపట్టుకొని ర్యాలీకి సిద్ధమైన క్రైస్తవులు


చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు, పాస్టర్లు, సంఘస్తులు


అద్దంకి: మట్టల ఆదివారంలో పాల్గొన్న సండే స్కూల్ విద్యార్థులు

ఘనంగా మట్టల ఆదివారం

కారంచేడు/యద్దనపూడి: దావీదు కుమారుడు ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని పాస్టర్లు పేర్కొన్నారు. శ్రమల దినాలను పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవులు మట్టల ఆదివారపు ఆరాధనను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువజాము నుంచే క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. మండల కేంద్రం కారంచేడు లూర్ధుమాత దేవాలయం, హెబ్రోను మందిరం, ఎల్ఎఫ్ఎల్ చర్చ్, లూథరన్ చర్చిలతో పాటు, స్వర్ణ, ఆదిపూడి, దగ్గుబాడు, నందిగుంటపాలెం, కుంకలమర్రు గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కలమర్రు ఇన్నీస్ లూథరన్ చర్చిలో రెవరెండ్ సీహెచ్ రాణి ఆధ్వర్యంలో క్రైస్తవులు, సంఘస్తులు, మహిళలు, చిన్నారులు నూతన వస్త్రాలతో ఈతమట్టలు చేత పట్టుకొని ర్యాలీలు చేశారు.

– యద్దనపూడిలోని ఎపీఫనియా లూథరన్ చర్చిలో రెవరెండ్ రిచర్ట్స్ పచ్చ ఆధ్వర్యంలో పూనూరులోని ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ బొంతు రాజేష్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసుప్రభు యెరూషలేమ్ పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినప్పుడు అక్కడ ప్రజలు కీస్తును గాడిదమీద ఊరేగిస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారని దీనినే క్రైస్తవ విశ్వాసులు మట్టల పండుగగా ఆచరిస్తారని దైవజనులు తెలిపారు.

అద్దంకి రూరల్: అద్దంకి గరటయ్య కాలనీలోని బిలీవర్స్ ఈస్టన్ చర్చి పాస్టర్‌ఏ. కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సండే స్కూల్ విద్యార్థులు మట్టలు పట్టుకుని వీధుల వెంట తిరుగారు.

మట్టలు చేతపట్టి చిన్నారుల ర్యాలీ..

చీరాల రూరల్: చీరాలలో క్రైస్తవ విశ్వాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో మట్టలాదివారపు వేడుకలను నిర్వహించారు. అన్ని ప్రార్థనా మందిరాలకు చెందిన పాస్టర్లు చిన్నారులతో మట్టలు చేతపట్టించి పుర వీధులలో ర్యాలీలు నిర్వహించారు. చర్చి కాంపౌండ్‌లోని సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో రెవరెండ్ కొమ్మిన జోసఫ్ కేరి, రెవరెండ్ పిల్లి దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చిన్నారులతో పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. బ్రదర్ అనుప్ దేవుని వాక్య సందేశాలు అందించారు. కార్యక్రమంలో చర్చి చైర్మన్ దేటా అశోక్ కుమార్, ట్రెజరర్ పేర్లి ఆనంద్, దేటా దివాకర్, పీసీసీ, ఎల్‌సీసీ, సంఘస్తులు పాల్గొన్నారు. అలానే పేరాలలోని సెయింట్ మార్క్స్ పేరాల బ్రాంచ్ చర్చి, జాన్‌పేటలోని సెయింట్ జాన్స్ ప్యారిష్ చర్చి, కాంతినగర్, ఉజిలిపేట విఠల్ నగర్‌లోని మన్నా చర్చి ఆధ్వర్యంలో పాస్టర్ జాలా రాజేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేవుని వాక్య సందేశాలు అందించారు.


వేటపాలెంలో మట్టలకు పూలను అలంకరించి ర్యాలీ చేస్తున్న చిన్నారులు


బల్లికురవలో మట్టలు చేతపట్టి ర్యాలీ చేస్తున్న చిన్నారులు

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం

చీరాల టౌన్: చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో రుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి ద్వాదశ బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఆదివారం, రథోత్సవంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాల రెడ్డి, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, బిట్రా శ్రీనివాసరావు, పాలపర్తి నాగేశ్వరరావు, పృథ్వీ ధనుంజయ, బక్క అద్దంకిరెడ్డి, కమిటీ సభ్యులు ఊట్ల శివరాంమూర్తి, అండగొండ మధు, గంది చెన్నయ్య, బూడటి ప్రకాష్‌రావు, జొన్నాదుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

రామనాథంబాబుతో బాలాజీ భేటీ


రామనాథంబాబుతో చర్చిస్తున్న యడం బాలాజీ

పర్చూరు(యద్దనపూడి): మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబుతో పర్చూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ బేటీ అయ్యారు. ఆదివారం రాత్రి అడుసుమల్లిలోని రామనాథంబాబు స్వగృహంలో ఇరువురు నేతలు కలిసి ప్రస్తుత నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. తన గెలుపు కోసం కృషి చేయాలని రామనాథంబాబును కోరినట్లు బాలాజీ తెలిపారు. బాలాజీ వెంట పర్చూరు ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైఎస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, ఇంకొల్లు పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు, కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, కోటా హరిబాబు, యద్దనపూడి హరిప్రసాద్, ఇనగల్లు సర్పంచ్ విపిన్ బాబు, కోటా శ్రీనివాసరావు, షేక్ ఖాలేషా, పేర్ని హరి, గాదే సురేష్, రావువారి ప్రసాద్, చెరుకూరి కాలేషా, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ..

అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన వైఎస్సార్ సీపీ నాయకుడు జూపూడి రోశయ్యను పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ పరామర్శించారు. శనివారం దేవరపల్లిలో రోశయ్యకు చెందిన పూరిల్లు కాలిపోయిన ఘటన తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం దేవరపల్లి గ్రామానికి వెళ్లి రోశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రోశయ్య కుటుంబానికి అన్ని వేళలా సాయంగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ పలతోటి లాజరు, ఉపసర్పంచ్ తోకల కృష్ణమోహన్, నాయకులు కోటా హరిప్రసాద్, షేక్ ఖాలేషా, కాపు శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి భూషణం, మార్నేని శివయ్య, బిల్లా సురేష్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, లంకా శివా, గాదే సురేష్, తదితరులు ఉన్నారు.


రోశయ్యను అడిగి వివరాలు తెలుసుకుంటున్న యడం బాలాజీ

హస్తినాపురంలో పూజలు చేసిన వెంకటేష్


పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్

చీరాల: చీరాల రూరల్ మండలం హస్తినాపురంలో గణపతి స్వామివారి ముఖద్వార మండపం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్‌లు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. నవగ్రహ కలశాలకు పూజలు నిర్వహించి హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ రూరల్ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి.అరుణ, పి.ధనుంజయ, పి.ఆదిశేషు, వంకా హరికృష్ణ, బుద్ధి శ్రీను, సజ్జా సూర్య బాలానందం, గుంటూరు బ్రహ్మం, బండారు సాంబయ్య, అలక ప్రసాద్, ఎం.ప్రకాష్, గుంటూరు వెంకట సుబ్బారావు, బక్కా అద్దంకిరెడ్డి, అందె సుబ్బారాయుడు, కుంచాల రత్నారెడ్డి, కోటి రవి, సి.రామచంద్రరావు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

యూరాలజీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


యూరాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్

చీరాల: చీరాలలోని హైమా హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన యూరాలజీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం చీరాల హైమా హాస్పిటల్‌లో యూరాలజీ హెల్త్ కేర్ సర్వీసెస్‌ను వారు ప్రారంభించారు. ఇప్పటికే వైద్యరంగం ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు మరో విభాగాన్ని ప్రజలకు చేరువ చేశారన్నారు. ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పార్టీ రూరల్ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, దివి జయరాం, గోలి నాగరాజు, గుంటూరు వెంకటసుబ్బారావు, పి.ధనుంజయ, అందె సుబ్బారాయుడు, సి.రామచంద్రరావు పాల్గొన్నారు.

సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): రంజాన్ పర్వదినం సందర్భంగా చేపట్టే ఇఫ్తార్ విందులు హిందు, ముస్లిం సోదర భావానికి ప్రతీకగా నిలుస్తాయని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఇనిమెళ్ల మస్తాన్‌వలి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హనిమిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఏజీపీని సత్కరించిన సుప్రీంకోర్టు జడ్జి


భట్టి నుంచి సత్కారం అందుకుంటున్న ఏజీపీ సుధాకర్

ఇంకొల్లు (చినగంజాం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో శనివారం హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్, మహిళా న్యాయవాదుల సమైఖ్య సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఎస్‌వీఎన్ భట్టి అక్కచెల్లెళ్లు అండగా నిలబడతారని, భార్య తన సర్వస్వం కుటుంబానికే అంకితం చేస్తుందని స్త్రీ శక్తిని గొప్పగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఇంకొల్లు గ్రామానికి చెందిన హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కట్టా సుధాకర్ జస్టిస్ భట్టి జీవితాన్ని కవిత రూపంలో వినిపించారు. మాతృభాషా తెలుగును అందంగా అభివర్ణించి మధురంగా వినిపించినందుకు మగ్ధులైన జస్టిస్ భట్టి సుధాకర్‌ను శాలువా కప్పి అభినందించారు. తనకు అవకాశం కల్పించిన హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కే జానకిరామరెడ్డి, రాయల సీమ ఏరియా మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ ఎస్ రంగారెడ్డి సహకరించిన పెద్దలకు సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి, బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నికుల క్షత్రియ ఆవిర్భావం

చినగంజాం: సృష్టి ఆది నందు అగ్ని నుంచి ఉద్భవించిన పవిత్రమైన జాతి అగ్నికుల క్షత్రియ జాతి అని అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు డాక్టర్ బీ వేణుగోపాల్ విష్ణువర్మ అన్నారు. అగ్నికుల క్షత్రియ జాతి ఆవిర్భావం సందర్భంగా ఆదివారం మండలంలోని మోటుపల్లి పంచాయతీ సీతారామపురంలో జరిగిన వేడుకల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి వచ్చిన సంఘ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జంబూ మహర్షి (అగస్త్యుడు) భారత ద్వీప కల్పాన్ని మూడుసార్లు పాదయాత్ర చేసి మానవ జాతిని ఉద్ధరించాడని చెప్పారు. కార్యక్రమంలో కార్యక్రమంలో దండుప్రోలు రామకృష్ణసీహెచ్ సాయిరాం వర్మ, కే దేవేంద్ర వర్మ,పీ రాజు నాయకర్,ఎల్ రాజేంద్రరెడ్డి వర్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.